కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీ లెక్కింపు



విశాఖపట్నం, జననేత న్యూస్: వన్‌టౌన్ బురుజుపేట శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 41 రోజులకు గాను నగదు 36,28,034/-, బంగారం, వెండి ఆభరణాలు కూడా వచ్చినట్టు ఆలయ ఈఓ ఎన్.సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారిణి టి.అన్నపూర్ణ, పిఎస్ఎన్ మూర్తి, కె.నాగరాజు, ధర్మకర్తలు టి.వేణికుమారి, కె.స్వరూపరాణి, డి.శ్రీకాంత్, ఎం.నాగసుధ, సీహెచ్ మంజుల, టి.నాగమణి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.రాజేంద్రకుమార్, పర్యవేక్షకులు ఎంవి రమణ, కె.పద్మజ తదితరులు పాల్గొన్నారు.